**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.13-07-2018.**

# <u>భార్యను హత్య చేసిన కేసులో భర్తకు జీవిత ఖైదు మరియు జరిమాన</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని పెనమలూరు పోలీస్‌స్టేషన్‌లో 2012వ సంవత్సరంలో **నమోదైన క్రైం.నెం.291/2012 సెక్షన్ 498-ఎ, 302 ఐ.పి.సి** కేసులో నిందితుడైన విజయవాడ, పెనమలూరుకు చెందిన పినపాటి సుధాకర్(36)కు ఈ రోజు అనగా ది.13.07.2018న 5వ అడిషనల్ డిస్ట్రిక్ అండ్ సెషన్స్ జడ్జి కోర్టు వారు నిందితునకు జీవిత ఖైదు మరియు రూ.1,500/- జరిమానా విధించడం జరిగింది.

విచారణలో...విజయవాడ, పెనమలూరు పోలీస్‌స్టేషన్ పరిధిలోని పోరంకి, సుగాలీకాలనీలో నివసిస్తున్న పినపాటి సుధాకర్ మరియు తనభార్య అయిన పినపాటి ప్రమీలా రాణి వీరిద్దరు సుగాలీ కాలనీలో నివసిస్తుండగా సధాకర్ నారాయణా కళాశాలలో ఫేకల్టీగా పనిచేస్తున్నాడు. వీరికి 3 సంవత్సరాల పాప కలదు ది.16.05.2012వ తేది ప్రమీలా రాణి పుట్టింటి వద్ద సువార్త కూటాలు జరుగుతున్నందున, సుధాకర్ తన భార్య మరియు కుమార్తెను తీసుకుని కృష్ణా జిల్లా, ఏ-కొడూరు మండలం, రేపూడిలో దించి వెళ్ళిన్నాడు. పినపాటి ప్రమీలా తన తల్లికి సుధాకర్ ప్రతి రోజు తనను అనుమానించి, వేదించి కొడుతున్నట్లుగా చెప్పగా తన తల్లి ఇవన్ని మామూలే సర్దుకుంటాయిలే అని అని చెప్పడం జరిగింది. ది.17.05.2012వ తేదిన సుధాకర్ తన అత్తగారింటికి వెళ్ళి తన భార్యను మరియు కుమార్తెను తీసుకుని పోరంకి తను ఉంటున్న ఇంటికి రావడం జరిగింది. ది.19.05.2012వ తేది ఉదయం 6 గంటలకు తన వదిన అయిన కృపకు ఫోన్ చేసి రాత్రి ప్రమీలా రాణికి నాకు గొడవ జరిగింది, ఆ గొడవలో నేను రాణిని కొట్టాను రక్తం వస్తుంది మీరు వచ్చి చూచి వెళ్ళండి అని చెప్పాడు. అంతట ప్రమీలా రాణి తల్లి అయిన సుగుణ పోరంకి తన కూతురు ఇంటికి వచ్చి చూడగా ప్రమీలా రాణిని సుధాకర్ సుత్తితో బలంగా తలపైన కొట్టడం వలన రక్తపు మడుగులలో పడి ఉండి నోట్లో లుంగీ గుడ్డ కుక్కి మంచంపైన పడి చనిపోయి ఉన్నట్లు ప్రమీలా రాణి తల్లి సుగుణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పెనమలూరు పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ శ్రీ దర్మేంద్రగారు కేసు నమోదు చేసి దర్యాప్తుచేయడం జరిగింది.

దర్యాప్తులో భాగంగా నిందితుడైన విజయవాడ, పెనమలూరుకు చెందిన పినపాటి సుధాకర్(36)పై కేసు నిరూపించ బడటంతో, 5వ అడిషనల్ డిస్ట్రిక్ అండ్ సెషన్స్ జడ్జి శ్రీమతి బబిత గారు, ఈ రోజు అనగా ది.13.07.2018న నిందితునకు జీవిత ఖైదును మరియు రూ.1,500 జరిమానా విధించడం జరిగింది. ఈ కేసును ప్రాసిక్యూషన్ తరుపున శ్రీ గరిమెళ్ళ దైవ ప్రసాద్ గారు, సి.యమ్.ఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి.శ్రీనివాస్ గారి పరివేక్షణలో, 11 మంది సాక్షులను విచారించడం జరిగింది.

---xx---